


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 346 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 21 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## రాష్ట్రానికి భారీ వర్ష సూచన..

# అధికారులకు హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

- పగలంతా ఎండలు దంచికొడుతున్న..
- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి.
- బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆమె తెలిపారు.
- రానున్న ఐదు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



2లో

## సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణకు

# భారత్, పాక్



2లో..

- మే నెలాఖరు కల్లా ప్రక్రియ పూర్తి కానుందని వెల్లడి
- ఇటీవలి ఘర్షణల నేపథ్యంలో మోహరించిన అదనపు బలగాలు వెనక్కి!
- కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి దశలవారీగా ఉపసంహరణ ఉంటుందని వెల్లడి
- "సంఘర్షణకు ముందున్న స్థానాలకు మే నెలాఖరు కల్లా బలగాలను ఉపసంహరిస్తారు"

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో, ఇరుదేశాలు తమ సరిహద్దుల నుంచి అదనపు సైనిక బలగాలను ఉపసంహరించుకోవడానికి అంగీకరించాయి. మే నెలాఖరు నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని

## పేర్లు రాసిపెట్టుకోండి...

# సినిమా చూపిస్తాం

అమరావతి : వైసీపీ అధినేత జగన్ మరోసారి కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని,

- కూటమి ప్రభుత్వం, అధికారులకు జగన్ తీవ్ర హెచ్చరిక
- అన్యాయాలు చేస్తే ఎవరినీ వదిలేది లేదని వార్నింగ్
- రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన సాగుతోందని విమర్శ
- రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు.
- "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.

మిగతాది 2లో

## ఏపీ ఐసెట్-2025 ఫలితాలు

# విడుదల



2

- 95.86 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత
- మొదటి ర్యాంకు సాధించిన మేకా మనోజ్
- వెబ్సైట్ లో అందుబాటులో ర్యాంక్ కార్డులు
- మంత్రి నారా లోకేశ్ నుంచి విద్యార్థులకు అభినందనలు

## లిక్కర్ స్కాంపై

# సీఎం ఆర్డర్స్

- ఏపీ కేబినెట్ సమావేశంలో మద్యం కుంభకోణంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది.
- మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని...
- ఈ కేసు గురించి మంత్రులు ఎవరూ మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు.
- జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది.
- ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు.



మిగతాది 2లో

అమరావతి, మే 20: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈరోజు (మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడంతో పాటు

## వాళ్ల కంటే మిన్నగా పోలీసులు

# అప్రమత్తంగా ఉండాలి



2

- సరిహద్దుల్లో సైనికుల కంటే ఎక్కువగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్న పవన్
- ఉగ్రవాదులకు దక్షిణాది రాష్ట్రాలు సున్నిత లక్ష్యాలని వ్యాఖ్య
- డీజీపీకి లేఖ రాసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరానని వెల్లడి
- తీరంలో కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశం

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలేనట..!

# ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!



2లో

## ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధమా?

# కాంగ్రెస్‌పై సంబిత్‌పాత్ర నిప్పులు



2లో

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు..

# కేసీఆర్-హరీష్ రావు భేటీ

- కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యత
- కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కొనసాగుతున్న విచారణ



మిగతాది 2లో

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందుకున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ భేటీ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగింది. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావాల్సి ఉండటంతో, ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు జూన్ 5న విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్‌తో పాటు, గత ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన హరీశ్ రావు, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు కూడా కమిషన్ నోటీసులు పంపింది. జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం

## రూపురేఖలు మారడం ఖాయం..

## రేవంత్ పర్యటనలపై మంత్రి దామోదర కీలక వ్యాఖ్యలు



2

- ప్రజాప్రతినిధులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం ఏర్పాటు
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు.

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడి పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఈ నెల 23వ తేదీన సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు.

## రాష్ట్రానికి భారీ వర్ష సూచన..
## అధికారులకు హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

అమరావతి : రాష్ట్రంలో గత కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పగలంతా ఎండలు దంచికొడుతున్న.. సాయంత్రం కాగానే ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతున్నాయి. ఇటీవల భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలపై కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు ఏపీ హెూం మంత్రి అనిత తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో 2,260 స్పెషల్?టీచర్ల నియామకం.. ఆమోదం తెలిపిన క్యాబినెట్? ఏపీలో భారీ వర్షాల పై హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఆమె తెలిపారు. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఐఎండీ ప్రకటించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.

### జగన్ జైలుకు వెళ్లడం ఖాయం..యనమల షాకింగ్ కామెంట్స్

ఈ నేపథ్యంలో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. రానున్న ఐదు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెూం మంత్రి అనిత ఆదేశించారు. ఈ క్రమంలో అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. పిడుగులు, ఈదురు గాలులు, వర్షాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అలర్ట్ చేయాలని హెూం మంత్రి అనిత తెలిపారు.

## సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణకు భారత్, పాక్

ఇరు దేశాలు నిర్ణయించినట్లు పాకిస్థాన్‌కు చెందిన ఒక సీనియర్ భద్రతా అధికారి మంగళవారం ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వెల్లడించారు. గత నెలలో పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి ఘటనతో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భారత్ ఆరోపించగా, ఇస్లామాబాద్ ఈ ఆరోపణలను ఖండించింది. అనంతరం ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు జరిగిన సైనిక ఘర్షణల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. డ్రోన్లు, క్షిపణులు, వైమానిక దాడులు, ఫిరంగి దాడులతో ఇరుపక్షాలు పరస్పరం దాడులకు దిగాయి. ఆ తర్వాత అనూహ్యంగా కాల్పుల విరమణ ప్రకటించడంతో ఈ ఘర్షణలకు తెరపడింది. ప్రస్తుతం ఈ కాల్పుల విరమణ కొనసాగుతోంది. "సంఘర్షణకు ముందున్న స్థానాలకు మే నెలాఖరు కల్లా బలగాలను ఉపసంహరిస్తారు" అని సదరు పాకిస్థానీ సీనియర్ భద్రతా అధికారి తెలిపారు. మీడియాతో మాట్లాడే అధికారం లేనందున ఆయన తన పేరు వెల్లడించడానికి ఇష్టపడలేదు. ప్రధానంగా కశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఓసీ) వెంబడి మోహరించిన అదనపు బలగాలను, ఆయుధాలను దశలవారీగా ఉపసంహరించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించినట్లు ఆయన వివరించారు. సరిహద్దులు, ముందున్న ప్రాంతాల నుంచి సైనిక బలగాల తగ్గింపునకు తక్షణ చర్యలు తీసుకోవడానికి ఇరుపక్షాలు అంగీకరించినట్లు భారత సైన్యం గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. "ఈ చర్యలన్నింటినీ మొదట 10 రోజుల్లో పూర్తి చేయాలని ప్రణాళిక వేశాం. కానీ కొన్ని చిన్న సమస్యల వల్ల జాప్యం జరిగింది" అని పాకిస్థానీ అధికారి తెలిపారు.

## వాళ్ల కంటే మిన్నగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

అమరావతి : దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను" అని పవన్ వివరించారు. ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. "గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకుండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన హితవు పలికారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలేనట..!

హైదరాబాద్ : తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాబోయే మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది ఐఎండీ. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వానలు పడుతాయని చెప్పింది. అలాగే, ఈ నెల 23, 24 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ వివరించింది.

## ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధమా?

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ "చిన్న యుద్ధం" అంటూ కాంగ్రెస్ చేస్తున్న వాదనపై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఆధారాల కోసం పదేపదే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుండటం మన సాయుధ బలగాలను అవమానించడమేనని బీజేపీ సీనియర్ నేత సంబిత్ పాత్ర అన్నారు.

### ఆధునిక యుగపు మీర్ జాఫర్.. రాహుల్‌పై బీజేపీ కౌంటర్ అటాక్

"మన సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోకి ప్రవేశించి అక్కడి 9 ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన విషయం రాహుల్, ఖర్గేకు అర్థం కాలేదా? పాకిస్థాన్ దాడులకు దిగడంలో అక్కడి 11 ఎయిర్‌బేస్‌లను భారత్ ధ్వంసం చేసింది. ఇవాళ ఆ నొప్పితో పాక్ విలవిల్లాడుతోంది. ఇంత జరిగితే ఇవాళ ఆపరేషన్ సిందూర్‌ను చిన్న యుద్ధమంటూ వాళ్లు (ఖర్గే, రాహుల్) చెబుతున్నారు. ఇది దేశాన్ని, మన సాయుధ బలగాల సాహసాలను వంచించడమే అవుతుంది" అని సంబిత్ పాత్ర అన్నారు. రాహుల్ గాంధీ గత రెండ్రోజులుగా ఆధారాలున్నాయా అంటూ ప్రశ్నించడంపై సంబిత్ పాత్ర మాట్లాడుతూ, మొదటి రోజు నుంచి తాము డిజిటల్ ఆధారాలను ప్రెజెంట్ చేస్తూనే ఉన్నామని చెప్పారు. అయినప్పటికీ సాయుధ బలగాల సాహసాన్ని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, ఆయన, ఆయన పార్టీ నేతలు పాకిస్థాన్ పోస్టర్ బాయ్స్‌గా మారడటమే దీనికి కారణమని కౌంటర్ ఇచ్చారు.

## రూపురేఖలు మారడం ఖాయం..
## రేవంత్ పర్యటనలపై మంత్రి దామోదర కీలక వ్యాఖ్యలు



అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ, బందోబస్తు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, హెలిప్యాడ్, హెల్త్ క్యాంప్‌లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.

తక్కువ ధరకే వస్తున్నాయని ఆశ పడ్డారో.. అంతే సంగతి!

ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించి సభలో పాల్గొంటారని తెలిపారు.

### రకుల్ ప్రీత్ సింగ్‌కు ఫోన్ ట్యాపింగ్‌కు లింక్.. సోషల్ మీడియాలో వైరల్?

జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి, ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు క్రాంతి, సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాంపై సీఎం ఆర్డర్స్

మొదటి పేజి తరువాయి

పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను తప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

పొగాకు రైతుల సమస్యపై



పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు.

జూన్‌లోనే తల్లికి వందనం

రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

# ఏపీ ఐసెట్-2025 ఫలితాలు విడుదల

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఐసెట్-2025) ఫలితాలు గురువారం వెలువడ్డాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 93 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని ఒక కేంద్రంతో కలిపి మొత్తం 94 కేంద్రాల్లో రెండు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఐసెట్ పరీక్షకు మొత్తం 37,572 మంది దరఖాస్తు చేసుకోగా, 34,131 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 32,719 మంది అర్హత సాధించారు. అంటే, ఉత్తీర్ణతా శాతం 95.86%గా నమోదైంది.

మీ ఉజ్వల భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు: నారా లోకేశ్

ఈ సందర్భంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. "ఏపీ ఐసెట్ లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు ఇప్పుడు , వాట్సాప్ గవర్నెన్స్ నెం. 9552300009 లో అందుబాటులో



ఉన్నాయి. మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

ఐసెట్-2025 టాపర్ల వివరాలు ఇలా ఉన్నాయి...

మేకా మనోజ్ 197.91 మార్కులతో మొదటి ర్యాంకు కైవసం చేసుకోగా, డి. సందీప్ రెడ్డి 179.51 మార్కులతో రెండో ర్యాంకు, ఎస్. కృష్ణ సాయి 178.51 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. అలాగే, వల్లూరి సాయిరామ్ సాత్విక్ 175.69 మార్కులతో నాలుగో ర్యాంకు, రావూరి మాధుర్య 175.45 మార్కులతో ఐదో ర్యాంకును దక్కించుకున్నారు. కాగా, మే 10వ తేదీన ప్రాథమిక 'కీ' ని విడుదల చేసి, మే 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించారు. వచ్చిన అభ్యంతరాలను నిపుణుల బృందం పరిశీలించి, తుది 'కీ' ని రూపొందించింది. ఈ తుది 'కీ' ఆధారంగానే ఫలితాలను వెల్లడించారు. అర్హత సాధించిన విద్యార్థులు తమ ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. తదుపరి అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి త్వరలో విడుదల చేయనుంది.

# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

మొదటి పేజి తరువాయి

సమయం వచ్చినప్పుడు కచ్చితంగా "సినిమా చూపిస్తాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు ఆ విధంగానే ఉన్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం, వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని విమర్శించారు. "మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు



రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిస్తాం. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతాం. దేశం విడిచి పారిపోయినా రప్పిస్తాం" అని జగన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. రేపు కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అన్యాయాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి తప్పదని పునరుద్ఘాటించారు.

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు..
## కేసీఆర్-హరీష్ రావు భేటీ



చేసింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగాయి. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పర్యవేక్షణ వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉంది. ఈ నేపథ్యంలోనే కమిషన్ నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణ తీసుకోనుంది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో పాటు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలోనూ నాణ్యతా లోపాలున్నాయన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, డిజైన్, నాణ్యత నియంత్రణ, చెల్లింపులు, అకౌంట్స్ వంటి అంశాలపై దృష్టి సారించింది. నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు సహా పలువురిని ఇదివరకే విచారించి, వారి నుంచి వివరాలు సేకరించింది.

## కొందరిలోనే నియంత్రణ

ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది లక్షల మరణాలకు అధిక రక్తపోటే ప్రధాన కారణమవుతోంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ విషాదాన్ని నియంత్రించడం సాధ్యమే. దీనిపై అందరికీ అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటుపై అవగాహన దినోత్సవం నిర్వహిస్తోంది. 'మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి' అంటూ ఆ సంస్థ పిలుపిస్తోంది. అసాంక్రమిక వ్యాధులు విజృంభిస్తుండటం వల్ల చాలామంది శాశ్వత వైకల్యానికీ, అకాల మరణానికీ గురవుతున్నారు. చాపకింద నీరులా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న ఈ సమస్య యావత్ మానవాళికి పెను సవాలు విసురుతోంది. ఒకప్పుడు అతిసార, నిమోనియా వంటి రుగ్మతలే ఎక్కువ. వాటిపై విజయం సాధించేలోపే అసాంక్రమిక వ్యాధులు విపత్తులా ముంచుకొచ్చాయి. 2030 నాటికల్లా హృద్రోగాలు, క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, శ్వాసకోశ సమస్యల వల్ల కలిగే మరణాలను మూడో వంతుకు తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించింది. పొగాకు వినియోగాన్ని 30శాతం, మద్యపానాన్ని 20శాతం, ఉప్పు వాడకాన్ని 10శాతం మేర తగ్గించాలంటూ ప్రభుత్వాలకు సూచిస్తోంది. ప్రజలంతా వ్యాయామం, శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలనీ హితవు పలుకుతోంది. ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహించడంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయ సమస్యలను 25శాతం మేర తగ్గించే చర్యలు చేపట్టాలని డబ్ల్యూహెచ్‌వో పదేపదే చెబుతోంది. అందుకు అవసరమయ్యే ప్రాథమిక పరికరాలను, జనరిక్ మందులను ఉచితంగా లేదా సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో ఉంచాలని సభ్యదేశాలకు దిశా నిర్దేశం చేస్తోంది. ప్రపంచంలో ఏటా లక్షల మందిని పొట్టనపెట్టుకుంటున్న అధిక రక్తపోటు- ఎన్నో యుద్ధాలకన్నా ప్రమాదకరమైనది. గత మూడు దశాబ్దాలలో హైబీపీ బాధితుల సంఖ్య 65కోట్ల నుంచి 130 కోట్లకు పెరిగింది. జీవనశైలి గాడి తప్పడం, జీవక్రియలు సరిగా లేకపోవడం, ప్రవర్తనా లోపాలు, పర్యావరణ సమస్యలు ఇందుకు కారణమ వుతున్నాయి. డబ్ల్యూహెచ్‌వో-2023 నివేదిక ప్రకారం, 30-79 ఏళ్ల వయస్కుల్లో అధిక రక్తపోటు బాధితులు 31శాతం మంది ఉన్నారు. అయితే, వారిలో కేవలం నలభై శాతం మందిలోనే వ్యాధిని నిర్ధారించగా, ముప్పై శాతం మందే చికిత్స తీసుకుంటున్నారు. చివరికి కేవలం పదిహేను శాతం మందిలోనే రక్తపోటు 140/90 కన్నా తక్కువగా ఉంటోంది. ఈ నియంత్రణ రేటుని కనీసం యాభై శాతానికి పెంచాలంటే మరో ఆరు కోట్ల మందికి సమర్థ చికిత్సలు అవసరమవుతాయి. ఈ లెక్క తప్పకూడదంటే రక్తపోటును కచ్చితంగా నిర్ధారించే బీపీ యంత్రాలను సమకూర్చాలి. ఫలితాన్ని డెసిమల్‌కు మార్చే రౌండప్ పద్ధతిని అనుసరించాలి. 4-5 పాయింట్లు ఎక్కువ ఉంటే ఫర్వాలేదనే ఉదాసీనత ఎంతమాత్రం పనికిరాదు. డబ్ల్యూహెచ్‌వో పిలుపునకు ముందుగానే స్పందించిన ఇండియా- 2017లో భారతీయ అధిక రక్తపోటు నియంత్రణ కార్యక్రమాన్ని(ఐహెచ్‌సీఐని) దశలవారీగా తీసుకొచ్చింది. అయిదు రాష్ట్రాల్లోని 26 జిల్లాల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమం

# సంపాదకీయం

## భూతాలు సృష్టికర్తలనూ ధిక్కరిస్తాయి

'ప్రజల జ్ఞాపకశక్తి చాలా స్వల్పం' అనే మాట మనం తరచూ వింటూంటాం. దీన్నొక బలహీనతగా రాజకీయ నాయకులు భావిస్తారు. ప్రజలు దీన్ని అధిగమించలేరనీ, అందుకే పాత వాగ్దానాలను విస్మరిస్తున్నా, గతంలో చేసిన ఘోర తప్పులను చేయలేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నా నెగ్గుకు రాగలుగుతున్నామనీ నమ్ముతారు. నిత్యజీవన సమరంలో ఏదోరకంగా బండి నెట్టుకు రావటానికే శక్తులన్నీ కూడదీసుకుంటున్న సగటు మనిషి విస్తృత సమాజంలో జరిగే పరిణామాలను ఒక లెక్క ప్రకారం గుర్తుపెట్టుకోలేడు. వాటి ఆధారంగా మంచిచెడులపై అన్ని సందర్భాల్లోనూ స్పందించలేడు. బహుళపార్టీ ప్రజాస్వామ్యంలో సైతం కపటత్వానికీ, మోసానికీ, వాగ్దాన భంగతకూ ఈ బలహీనతే ప్రధానకారణం. సాధ్యమైనంతవరకూ సాధారణ ప్రజలను వర్తమానంలోనే ఉంచి చరిత్ర స్పృహలేకుండా చేయటంలోనే దారుణాలన్నీ విస్మరణకు గురవుతాయి. వాటికి కారణమైన రాజకీయ పార్టీలూ, వ్యక్తులూ పాపంలో తమకు వాటాలేదన్నట్లుగా వ్యవహరిస్తూ పెద్దరికాన్ని ప్రదర్శిస్తారు. పహల్గాం దారుణం తర్వాత భారత్%-%పాక్ మధ్య సాగిన సైనిక దాడులు, ప్రతిదాడులను ప్రస్తావిస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకే వస్తాయి. భారత్%-%పాక్ మధ్య నెలకొన్న వైషమ్యాల్లో అమెరికా పాత్ర లేనేలేదనీ వాటితో తమకున్న సంబంధం ఏమిటనీ ప్రశ్నించారు. మే 9న ఈ ప్రకటన చేసి 10వ తేదీకల్లా మాటమార్చి భారత్%-%పాక్ మధ్య కాల్పుల విరమణకు తమ మధ్యవర్తిత్వమే కారణమని చెప్పుకున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అయితే భారత్%-%పాక్‌ల మధ్య సైనిక సంఘర్షణలను ఆపివేసి అణుయుద్ధ ప్రమాదం నుంచి ప్రపంచాన్నే రక్షించానని ఆర్భాటంగా ప్రకటించుకున్నారు. మొత్తం వ్యవహారంలో అమెరికా పాత్ర ఎంతో ఇప్పుడే చెప్పలేం. కాలం గడిస్తేనే నిజాలు వెలుగులోకి వస్తాయి. యుద్ధ సమయాల్లో ప్రభుత్వాలు అసలు విషయాలన్నిటినీ చెప్పవు. పాక్షిక సత్యాలనే చెబుతాయి. విజయగాథలనే ఎక్కువగా వినిపిస్తాయి. వైఫల్యాలను విస్మరిస్తాయి. తీసుకున్న నిర్ణయాలను సమర్థించుకుంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తాయి. నిష్పాక్షికంగా చరిత్రను పరిశీలిస్తే భారత్%-%పాక్ మధ్య సంఘర్షణలకు దోహదం చేస్తున్న ప్రతివిషయంలోనూ అమెరికా పాత్ర గణనీయంగానే కనపడుతుంది. ఇస్లామిక్ తీవ్రవాదాన్నే తీసుకుంటే అమెరికా నిర్వహించిన పాత్రను తక్కువచేసి చూడలేం. 1980లకు ముందు కూడా భారత ఉపఖండంలో మతతత్వాలు ఉన్నాయి. హిందూ%-%ముస్లింల మధ్య సంఘర్షణలకు లక్షలమంది బలైపోయారు. ముస్లింలను ప్రత్యేక జాతిగా పేర్కొంటూ వారి కోసం పాకిస్థాన్ ఏర్పడాలనే వాదమూ, హిందువుల ఆధిపత్యమే చెల్లుబాటు కావాలనే సిద్ధాంతమూ అనేక రూపాల్లో వ్యక్తమై విపరీత సంఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది. దీన్ని అతికష్టం మీద అధిగమించి భారత్‌లో లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచగలిగారు. మతప్రాతిపదికగా పాకిస్థాన్ దేశంగా ఏర్పడినా లౌకిక రాజ్యాంగాన్ని, ఆధునిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరుచుకోలేక తొలి నుంచీ సంక్షోభాల్లో, నియంతృత్వాల్లో కూరుకుపోయింది. కశ్మీర్ సమస్యపై 1980ల వరకూ భారత్%-%పాక్‌ల మధ్య మూడు యుద్ధాలు జరిగినా ఇస్లామిక్ తీవ్రవాదం వ్యవస్థీకృతంగా మారి, విపరీత సిద్ధాంత ప్రచారంతో, టెర్రరిస్టు చర్యలతో పెనుసమస్యగా పరిణమించలేదు. 1979లో ఆఫ్ఘానిస్థాన్‌లో రష్యను సేనల ప్రవేశంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అమెరికా%-%రష్యాల మధ్య 1945 నుంచి కొనసాగుతున్న ప్రచ్ఛన్నయుద్ధం (కోల్డ్‌వార్) అప్పటి నుంచి కీలకమలుపు తిరిగింది. రష్యను సేనలను ఆఫ్ఘాన్ నుంచి పారదోలటానికి అమెరికా అనుసరించిన వ్యూహం, చేపట్టిన చర్యలు ప్రపంచచరిత్రనే రక్తసిక్తం చేశాయి. ఆల్‌ఖయదా, ముజాహిద్దీన్, తాలిబాన్ లాంటివే కాదు ఇంకా వేర్వేరు పేర్లతో వ్యవహరిస్తూ అనేక దేశాలను కుదిపివేస్తున్న టెర్రరిస్టు ముఠాలన్నీ అమెరికా ఆఫ్ఘాన్ వ్యూహం నుంచే ప్రాణం పోసుకున్నాయి. ఆ వ్యూహం అమలుకు కార్యక్షేత్రంగా పాకిస్థాన్ మారిపోయింది. అక్కడి సైనిక నియంతృత్వాన్ని ఆ వ్యూహమే బలోపేతం చేసింది. పాకిస్థాన్ సమాజాన్ని సైనిక ఉక్కుచట్రంలో బంధించింది. మతం ఆధారంగా తీవ్రవాదాన్ని సృష్టించటం సాపేక్షికంగా తేలిక. కానీ అది బలపడిన తర్వాత దాన్ని నియంత్రించటం చాలా కష్టం. అగ్రరాజ్యాలు అత్యాధునిక ఆయుధాలను తయారు చేయొచ్చు. మానవరహిత ఆయుధాలతో మారణహోమాలను సృష్టించొచ్చు. కానీ హృదయాల్లో పాతుకుపోయిన భావాలను పెకలించటం కష్టమైన పని. మతతత్వ భూతాలకు ప్రాణంపోసిన తర్వాత అవి స్వతంత్రజీవుల్లా వ్యవహరిస్తాయి. సొంత లక్ష్యాలను ఏర్పరచుకుంటాయి. అలా వ్యవహరించబట్టే ఆల్‌ఖయదా చేతుల్లో అమెరికా కనీవినీ ఎరగని దారుణాన్ని, భయోత్పాతాన్ని చవిచూసింది. పాకిస్థాన్‌కూ ఈ గతి తప్పటంలేదు. అమెరికా కోసం ఆఫ్ఘానిస్థాన్‌లో, కశ్మీర్ కోసం భారత్‌లో తీవ్రవాదులను తయారుచేసి పులిమీద స్వారీ చేస్తోంది. చివరికి ఆఫ్ఘానిస్థాన్ నుంచే తీవ్ర అస్తిత్వ ముప్పును ఎదుర్కొంటోంది. బలూచీస్థాన్‌పై పట్టును కోల్పోతోంది. తాను సృష్టించిన తాలిబన్లలోని ఒక శాఖే పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రముఖ అమెరికా చరిత్రకారుడు స్టాన్లీ వోల్‌పర్ట్ 2010లో పేర్కొన్న ప్రకారం ముస్లిం టెర్రరిస్టులు అధికంగా ఉన్న దేశం పాకిస్థానే. డబ్బులు, ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన తీవ్రవాద సిద్ధాంతానికి ప్రాచుర్యం లభించదు. దాన్ని మించి చేయగలగాలి. అమెరికా అదీ చేసింది. ఇస్లాం గొప్పమతమనీ, అది తీవ్ర ప్రమాదంలో పడిందనీ, దేవుడిని నిరాకరించే కమ్యూనిస్టుల చేతుల్లోకి అఫ్గానిస్థాన్ వెళ్లిపోయిందనీ, ప్రతి ముస్లిమూ పవిత్రయుద్ధాన్ని (జిహాద్) చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ పెద్దఎత్తున ప్రచారం చేసింది.

# కీలెరిగి వాతపెట్టిన 'సుప్రీం'



యుద్ధంలో ఆయుధాలు మాత్రమే నిర్ణయాత్మక శక్తి కాదు... కోట్లాది పౌరులు ఒక్కటై వినిపించే స్వరం కూడా. కానీ పాకిస్తాన్‌తో తీవ్ర ఘర్షణలు తలెత్తిన వేళ ఆ సమష్టి స్వరానికి అవరోధం కల్పించేలా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి మన నేతల్లో కొందరు దేశాన్ని దిగ్భ్రమ పరిచారు. బహుశా అందుకే కావొచ్చు, కల్నల్ సోఫియా ఖురేషిపై నోరు పారేసుకున్న మధ్యప్రదేశ్ మంత్రి కన్వర్ విజయ్ షా క్షమాపణను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ విషయంలో ఆయనపై దాఖలైన ఎఫ్ఐఆర్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి ఈ నెల 28కల్లా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఐపీఎస్ అధికారులతో ఏర్పాటయ్యే ఈ బృందంలో ఒక మహిళా అధికారి ఉండాలనీ, దానికి ఐజీ ర్యాంకుకు తక్కువకాని అధికారి సారథ్యం వహించాలనీ ఉత్తర్వులిచ్చింది. ఈ తరహా విద్వేష ప్రసంగాలు బీజేపీ నేతల నుంచి మాత్రమే కాదు, కొందరు విపక్ష నేతల నుంచీ వినిపించాయి. చిత్రమేమంటే ఎక్కడా, ఎవరిపైనా పోలీసులు కేసులు పెట్ట లేదు, చర్యలకు సిద్ధపడలేదు. కానీ సాధారణ పౌరులు చిన్నపాటి భిన్నస్వరం వినిపించినా విరుచుకుపడ్డారు. ఇందుకు అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ ఉదంతమే నిదర్శనం. కల్నల్ సోఫియాను కీర్తిస్తున్న బీజేపీ శ్రేణులు విద్వేష ప్రచారానికి బలవుతున్నవారిని ఎందుకు పట్టించుకో రని ఆయన ప్రశ్నించారు. సైన్యాన్నిగానీ, ఆ మహిళా అధికారుల్నిగానీ కించపరచలేదని, బాహాటంగా కనిపిస్తున్న ద్వంద్వ నీతిని ఎత్తిచూపటమే తన ఉద్దేశమని చెప్పినా ఆయన్ను అరెస్టు చేశారు. విజయ్ షాపై మధ్యప్రదేశ్ పోలీసులు సొంతంగా కేసు నమోదు చేయలేదు. అక్కడి హైకోర్టు సుమోటోగా తీసుకుని తక్షణం ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని పోలీసుల్ని ఆదేశించింది. ఆ తర్వాతైనా పోలీసులు సక్రమంగా చర్యలు తీసుకున్నది లేదు. ఎఫ్ఐఆర్ వాలకం గమనించిన హైకోర్టు చీవాట్లు పెట్టాకే వారికి జ్ఞానోదయమైంది. విజయ్ షా కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి కాదు. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గం హర్సూద్ నుంచి ఇప్పటికి 8 దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. మంత్రిగా పని చేస్తున్నారు. సంక్షోభ సమయాల్లో సంయమనం పాటించటం చాలా అవసరం. బాధ్యతాయుత స్థానాల్లో వున్నవారు ఆ సంగతి మరిచిపోతున్నారు. విజయ్ షా వ్యాఖ్యల సంగతే తీసుకుంటే ఆయన అన్నది కేవలం కల్నల్ సోఫియా ఖురేషిని మాత్రమే కాదు... ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావన చేసి ఆయనపై సంశయాలు రేకెత్తించే విధంగా మాట్లాడారు. యుద్ధానికి సంబంధించిన వివరాలను వెల్లడించటానికి నియమించిన ఇద్దరు మహిళా ప్రతినిధుల్లో ఒకరైన కల్నల్ సోఫియాను 'ఉగ్ర వాదుల సోదరి'గా అభివర్ణించారు. ఉగ్రవాదులను ఆ వర్గం చేతే దెబ్బకొట్టించటానికి ప్రధాని ఆమెను తెలివిగా ఎంపిక చేశారన్నట్టు మాట్లాడారు. కల్నల్ సోఫియా నిర్వహించిన మీడియా సమావేశాలను గమనిస్తేనే ఆమె ఎంత సమర్థంగా, చతురతతో ఆ బాధ్యతను నెరవేర్చారో తెలు స్తుంది. గర్వించదగిన నేపథ్యం ఆమెది. దేశంలోని ప్రతి మహిళా స్ఫూర్తిదాయకంగా తీసుకోదగిన చరిత్ర ఆమెది. సైనిక కుటుంబం నుంచి వచ్చి, సైన్యంలో చేరి అందులోని వ్యక్తినే వివాహమాడి ప్రతి స్థాయిలోనూ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ కల్నల్ హోదా వరకూ ఎదిగారు. అటువంటామెను కేవలం ముస్లిం మహిళగా చూశారంటేనే... విజయ్ షా ఎంత ఉన్మాదపూరితంగా ఆలోచి స్తున్నారో అర్థమవుతోంది. అందుకే ఆయన ప్రసంగం తీరు చూసి దేశం యావత్తూ సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు అనక తప్పలేదు. ఉగ్రస్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తూ దేశమంతా ఒక్కటై ఈ కష్టకాలాన్ని అధిగమించటానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. దాని అర్థం, పరమార్థం విజయ్ షాకు కాస్తయినా అర్థం కాలేదని ఆయన చేసిన వ్యాఖ్యలు, అటు తర్వాత క్షమా పణ చెబుతూ చేసిన ప్రకటన గమనిస్తే తెలుస్తుంది. నోరుజారి తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెబుతున్నానంటే బహుశా కోర్టు చీవాట్లతో సరిపెట్టేదేమో! కానీ అందరి నేతల మాదిరే 'ఎవరి మనోభావాలైనా దెబ్బతినివుంటే...' అంటూ రాగం తీయడంతో వివాదంలో మరింత కూరుకుపోయారు. మంత్రి చెప్పిన క్షమాపణలో చిత్తశుద్ధి లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. చేస్తున్నది క్షమించరాని తప్పని ఎటూ తెలియలేదు. కానీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు పార్టీ అధిష్ఠానం సైతం మందలించినా పునరాలోచన కలగలేదు, పరివర్తన రాలేదు. ఇలాంటివారిని నాలుగ్గోడల మధ్య మందలించటం కాదు... పదవి నుంచి సాగనంపివుంటే అలాంటివారికి అదొక హెచ్చరికగా ఉండేది. దేశ ప్రజలు కొనియాడేవారు. కానీ బీజేపీ ఆ పని చేయలేకపోయింది. సమాజ్‌వాదీ నాయకుడు రాంగోపాల్ యాదవ్ సైతం ఈ మాదిరి వ్యాఖ్యలే చేశారు. వైమానిక దళ అధికారులైన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఎయిర్ మార్షల్ ఏకే భారతిల కులాల ప్రస్తావన చేశారు. బీజేపీకి కల్నల్ సోఫియా మతం తెలిసిందిగానీ ఈ అధికారులిద్దరూ పీడిత కులాలవారని తెలియదని, లేకుంటే వారిపైనా తప్పుడు వ్యాఖ్యానాలు చేసేవారని అన్నారు. ఈ బాపతు నాయకు లంతా మనుషుల్ని ఎంతసేపూ కులమతాల చట్రాల్లో చూస్తూ వారి సేవలనూ, అంకిత భావాన్నీ, సంకల్ప దీక్షనూ మరుగుపరుస్తారు. దేశభక్తి పేరుతో ఉన్మాదాన్నీ, విద్వేషాన్నీ పెంచి పోషిస్తారు. సుప్రీంకోర్టు స్పందించిన తీరు నేతలందరికీ గుణపాఠం కావాలి. సంక్షోభ కాలాల్లో మాత్రమే కాదు... సాధారణ సమయాల్లోనూ జాగ్రత్తగా మాట్లాడాలని తెలుసుకోవాలి.

# అమెరికా.. కన్నింగ్‌కి మారుపేరు..

డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షత ప్రపంచ పటంలో అమెరికా స్థానాన్ని గణనీయంగా మార్చింది. అతని విధానాలు, ప్రసంగాలు మిత్ర రాజ్యాలను దూరం చేశాయి. ప్రత్యర్థులను ప్రోత్సహించాయి. ముఖ్యమైన అంశాలపై అంతర్జాతీయ సహకారాన్ని బలహీనపరిచాయి. అమెరికా దీర్ఘకాలంగా దాని విదేశీ జోక్యాల వల్ల విమర్శలను ఎదుర్కొంటోంది. ఇప్పుడు ట్రంప్ పాలన దాన్ని మరింత స్థిరపర్చింది. ప్రస్తుతం అమెరికాను యావత్ ప్రపంచం స్వార్థ పూరితంగా చిత్రీకరిస్తోంది. సహజంగా ప్రపంచంలో అమెరికా పట్ల ఉన్న ద్వేషాన్ని ట్రంప్ పాలన మరింత విశాలం చేసింది.

**తెలంగాణా సమగ్ర సాంస్కృతిక విధానం**

అమెరికాను అనూహ్యమైన, స్వార్థపూరితమైన దేశంగా, సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూ స్తోంది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూసే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళ పక్ష సహకారానికి కట్టుబడటం అవసరం.

**చిరస్మరణీయ ప్రజా వైద్యులు.. డాక్టర్. బి. ప్రతాప్ రెడ్డి**

**ప్రతి చర్యా విధ్వంసపూరితమే!**

ట్రంప్ తీసుకున్న అత్యంత హానికరమైన చర్యల్లో ఒకటి బహుళ పక్ష వాదాన్ని తిరస్కరించడం. అతను పారిస్ క్లైమేట్ ఒప్పందం నుండి అమెరికాను వైదొలిగేలా చేశారు. వాతా వరణ మార్పులతో పోరాడే ప్రపంచ ప్రయత్నాలను విస్మరించారు. అలాగే, ఇరాన్ అణు ఒప్పందం (జేసీపీఓఏ) నుండి బయటకు వచ్చి, మధ్యప్రాచ్యంలో అస్థిరతను పెంచారు. ఈ చర్యలు అమెరికా సామూహిక భద్రత కంటే స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందనే అభిప్రాయాన్ని ధ్రువ పరిచాయి.

**నిర్లక్ష్య కారక మరణాలు..**

**దేశాలు.. పరాన్న జీవులట!**

వాణిజ్య యుద్ధాలు కూడా ట్రంప్ శత్రుత్వ భావనకు మరొక నిదర్శనం. కెనడా, యూరోపియన్ యూనియన్, జపాన్ వంటి మిత్రదేశాలపై సుంకాలు విధించడం ద్వారా, ఈ ఆర్థిక భాగస్వాములను సహకారులుగా కాకుండా "పరాన్న జీవులులుగా" చిత్రీకరించారు. ట్రంప్ చర్యలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీసాయి. ఎత్తుకు పై ఎత్తు వేసే జిత్తుల మారితనాన్ని పెంచేలా చేశాయి. వాణిజ్యాన్ని "జీరో-సమ్" గేమ్‌గా చూడటం ద్వారా, అమెరికా నాయకత్వంపై నమ్మ కాన్ని కోల్పోయింది.

**2025 అమృతలత ఉత్తమ కవయిత్రి అవార్డు**

**గ్రహీత కవయిత్రి హిమజ**

**కన్నింగ్ ఇమేజ్‌కి మారుపేరు..**

ట్రంప్ అధికారవాద నాయకులతో ఉన్న సన్ని హిత సంబంధాలు



అమెరికాకు కన్నింగ్ ఇమేజ్‌ను పెంచాయి. వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జాంగ్ -అన్, రొడ్రిగో డుటర్టే వంటి నాయకులను మెచ్చుకోవడం, ప్రజాస్వామ్యాలు, నియంతృత్వాల మధ్య తేడాలు లేవని సూచించింది. సిరియా నుండి అకస్మాత్తుగా సైనికులను వెనక్కి తీసుకోవడం, ఐఎస్ఐఎస్‌తో పోరాడిన కుర్దిష్ మిత్రులకు ద్రోహం చేయడం వంటివి అమెరికా వాగ్దానాలు నమ్మదగినవి కావని ప్రపం చానికి చాటింది.

**అమెరికా 'ఫస్ట్' మంచిదే.. ఎలా?**

ట్రంప్ ప్రవర్తన, ఆయన ఇతర దేశాల నేతలను అవమానకరంగా మాట్లాడటం, ఇతర దేశాల అంతర్గత విషయాల్లో అనవసర జోక్యం, సుంకాల బెదిరింపులు.. అమెరికాపై ఉన్న గౌరవంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. అధ్యక్షుడి ప్రవర్తన అమెరికా దేశం ప్రతిష్టను పెంచేలా లేదు. ట్రంప్ విదేశీ నాయకులను ఎగతాళి చేసినప్పుడు లేదా దేశాలను బలవంతంగా ఒప్పించినప్పుడు, అమెరికా ప్రజాస్వామ్య, సహకార స్ఫూర్తిని తగ్గించినట్లు అవుతుంది. ఆయన చర్యలు "మైట్ ఈజ్ రైట్" (బలవంతుడిదే రాజ్యం) అనే ప్రమాదకర దృక్పథాన్ని సూచిస్తాయి. ఇలాంటి దృక్పథం నాగరిక లక్షణం కాదు. ఇది ఇతర దేశాలపై చెడు వ్యూహాలను అనుసరించేలా ప్రేరేపించవచ్చు. అమెరికాను "మళ్లీ గొప్పగా" చేస్తానని ట్రంప్ చెప్పడం మంచిదే. గొప్ప ఆదర్శమే అందరూ ఆ లక్ష్యాన్ని గౌరవిస్తారు. ఐతే అందుకు అనుసరించే పద్ధతులు కూడా ఆదర్శంగా ఉండాలి. అంతేకానీ విడ్డూరంగా ఉండకూడదు. ఆయన చర్యలు మిత్ర దేశాలను దూరం చేసుకునే విధంగా ఉన్నాయి. ఆయన ప్రవర్తనతో అమెరికాకు శత్రువులను పెంచుతుంది. మిత్ర దేశాలు మధ్య విభజన జరుగుతుంది.

**ట్రంప్ నోట జాత్యహంకార మాటలు..**

ప్రపంచ ఆరోగ్య సంస్థ పట్ల అతని వైఖరి కూడా విధ్వంసకరమైనది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో (డబ్ల్యూహెచ్ఓ)కు నిధులను కత్తిరించడం అమానుషం. ఆరోగ్య విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని విస్మరించడం వంటివి అతని "అమెరికా ఫస్ట్" విధానం స్వార్థ పూరిత ప్రమాదాలను బయట పెట్టాయి. దేశీయంగా, ఆఫ్రికన్ దేశాలను "చెత్త దేశాలు" అని పిలవడం, వలసదారులపై దాడి చేయడం, జాతి వివక్ష వ్యతిరేక ప్రదర్శనలను విస్మరించడం వంటి ట్రంప్ విభజనకరమైన ప్రసంగాలు అమెరికాను ఒక జాత్యహంకార, విదేశీ విరోధ శక్తిగా భావించేలా చేశాయి.

**విశ్వాస పునరుద్ధరణ చాలా కష్టం!**

ట్రంప్ తర్వాతి నాయకులు మిత్ర రాజ్యాలతో సంబంధాలను మరమ్మత్తు చేయవచ్చు, కానీ నష్టం అలాగే మిగిలిపోతుంది. అమెరికాను అనూహ్యమైన, స్వార్థపూరితమైన దేశంగా సహకారానికి విరుద్ధంగా ఉన్న దేశంగా ప్రపంచం చూసింది. వాతావరణ మార్పులను తిరస్కరించడం, వాణిజ్య యుద్ధాలు, మిత్రులను వదిలేయడం వంటి ట్రంప్ విధానాలు అమెరికాను ప్రపంచానికి శత్రువుగా చూసే భయాలను నిజం చేశాయి. నమ్మకాన్ని పునరుద్ధరించడానికి కేవలం పాలన మారడం సరిపోదు. బహుళపక్ష సహకారానికి కట్టుబడటం అవసరం. ప్రపంచాన్ని శాసించే గౌరవం, అధికారం కేవలం ధనం లేదా ఆయుధాలతో రాదు, పరస్పర గౌరవం, సహకారం , మర్యాద ద్వారా లభిస్తుంది. ట్రంప్ నిరంతరం ఈ లక్ష్యాలను, విలువలను దెబ్బతీశారు. అమెరికా తన గౌరవాన్ని పునరుద్ధరించాలి అంటే, విభజన, ఆధిపత్య వైఖరిని వదిలి, పరస్పర గౌరవం, సమన్వయంతో కూడిన దౌత్యాన్ని అనుసరించాలి

# తెలంగాణా సమగ్ర సాంస్కృతిక విధానం

బహుముఖ ప్రజ్ఞాశాలి బి. నరసింగరావు రూపొందించిన 'తెలంగాణ సమగ్ర సాంస్కృతిక' విధానం దేశంలోనే మొదటిదౌతుంది. ఏ దేశానికైనా, ప్రాంతానికైనా అక్కడి సంస్కృతే అస్తిత్వాన్నీ, గుర్తింపునూ ఇస్తుంది. లేకపోతే ఆ జాతికి ఉనికే ఉండదు. తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే భిన్నంగా విలక్షణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆట, మాట, పాట, భాష, యాసలతో సుసంపన్న సాంస్కృతిక రాష్ట్రంగా పేరుగాంచింది.

**అమెరికా.. కన్నింగ్‌కి మారుపేరు..**

ఆదిమ మానవుని అడుగుజాడల నుంచి, శిలాయుగపు చిత్రకళ, ఆ తర్వాత రూపుదిద్దుకున్న రాచరికపు వ్యవస్థలతో నాగరికతకే నడకలు నేర్పిన తెలంగాణాలో తనకంటూ ప్రత్యేక ఆలయ, శిల్పశైలుల, సాహిత్యం, భాష, సంగీతం, నృత్యం, అపురూప కళాఖండాల నందించిన నేపథ్యం, పగటి వేషాల నుంచి సినిమాల వరకూ, వీధి నాటకం నుంచి విశ్వ నాటక వేదిక వరకూ సాగిన నాటక రంగ నైపుణ్యం. ఒకటేమిటీ, ఎన్నో ఎన్నెన్నో సాంస్కృతిక అంశాలు తెలంగాణాకే సొంతం.

**చిరస్మరణీయ ప్రజా వైద్యులు.. డాక్టర్.**

**బి. ప్రతాప్ రెడ్డి**

**ఒకే గొడుగు కింద అన్ని శాఖలూ..**

అపారంగా ఉన్న తెలంగాణా సాంస్కృతిక వనరులపై క్షేత్రస్థాయి అవగాహనతో అన్ని ప్రభుత్వ సాంస్కృతిక శాఖలు, సంస్థలు, చక్కటి సమన్వయంతో ఒకే గొడుగు కింద, సంబంధిత వేదికలపై మనగలగటమే కాకుండా, కళలు కొనసాగుతూ కళాకారులు నవ్వుతూ బతికేలా, ప్రపంచంలో ఎక్కడున్నా తెలంగాణా సాంస్కృతిక అంశాలకు గుర్తింపు తెచ్చేలా ఆచరణాత్మక సమగ్ర తెలంగాణ సాంస్కృతిక విధానా(పాలసీ)న్ని రూపొందించటం, అన్ని రంగాల్లో అవగాహనతో పాటు, ఆయా రంగాల నిపుణులను సంప్రదించటం వల్లే బి. నరసింగరావు గారికి సాధ్యమైంది.

**నిర్లక్ష్య కారక మరణాలు..**

**తెలంగాణా ఆశలు నెరవేరాలంటే..**

కళలు అంతరిస్తున్నాయనీ, కళాకారులు ఉపాధి కోల్పోతున్నారనీ, పురాతన స్థలాలు అన్యాక్రాంతమౌతున్నాయనీ, కట్టడాలు కళ తప్పుతున్నాయనీ, జానపద సంగీత పరికరాలు అంతర్ధానమౌతున్నాయనీ, వీధులన్నాయిగానీ, నాటకాలు ఆడటం లేదనీ, చిందు, యక్షగాన ప్రదర్శనలు మందగించాయనీ, మచ్చుకైనా లేవనీ, భాష, యాస పరభాషల ధాటికి తట్టుకోలేక కొట్టుమిట్టాడుతున్నాయనీ, మూకుమ్మడిగా తెలుగుదనం ఉట్టిపడిన తెలంగాణా సాంస్కృతిక సంతకాలు ఒక్కొక్కటిగా చెరిగిపోతున్నాయని బాధపడుతున్న తెలంగాణా వారసత్వ ప్రేమికుల ఆశలు నెరవేరాలంటే, బి. నరసింగరావు రూపొందించిన తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానాన్ని ప్రభుత్వం ఆమోదించాలి.

2025 అమృతలత ఉత్తమ కవయిత్రి అవార్డు గ్రహీత కవయిత్రి హిమజ

సంస్థల పునరేకీకరణే మార్గం

అవసరమైన కార్యాలయాలు, వేదికలు ఏర్పరిచి, నిపుణులైన నిర్వాహకులు, ఆర్థిక వనరులను సమకూర్చి, విడివిడిగా తమతమ కార్యాక్రమాలను మొక్కుబడి తంతుగా నిర్వహించే ప్రభుత్వ శాఖలు, సంస్థల పునరేకీకరణ ద్వారా సజావుగా సాగటానికి పూనుకోవాలి. తెలంగాణా సమగ్ర సాంస్కృతిక విధానం దేశంలోనే సాటిలేని మేటి సాంస్కృతిక విధానంగా గుర్తింపు పొందుతుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

సాంస్కృతిక విధానం లక్ష్యాలు..

తెలంగాణ కళలు, సాహిత్యం, సంస్కృతిని కాపాడటం. తెలంగాణ భాషను ప్రోత్సహించడం. తెలంగాణ పండగలు, ఆటపాటలను ప్రోత్సహించడం. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేయడం.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ

**అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా వెహికల్ చెకింగ్**




అనంతపురం (**కదిలించే వార్త**) **మే 20:** అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు జాతీయ/రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని..సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేసిన పోలీసులు అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు.






## హొమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా కలిసిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

విజయవాడ (**కదిలించే వార్త**) **మే 20:** విజయవాడలో హెూమ్ మినిస్టర్ వగలపూడి అనిత గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

## టిడిపి కార్యకర్త వెంకటేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలింపు

సొంత ఖర్చులతో వైద్య చికిత్సలు అందించేలా ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ



అనంతపురం అర్బన్,(**కదిలించే వార్త**) **మే 20:** అనంతపురం నగరంలోని కమ్మ భవన్ లో జరిగిన అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి కార్యకర్త వెంకటేష్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరామర్శించారు. మంగళవారం మధ్యాహ్నం మహానాడు జరుగుతుండగా ఎస్సీ సెల్ విభాగానికి చెందిన వెంకటేష్ క్షణికావేశంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ తీసుకుని ఆయన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం సవేరా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మహానాడు కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి, అలాగే సవేరా ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించారు. ఎందుకు ఈ సంఘటన జరిగిందన్న వివరాలు ఆరా తీశారు. అలాగే వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా వైద్యులనడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. వెంకటేష్ భార్యను ఆయన ఓదార్చారు. ఆందోళన చెందవద్దని పూర్తి వైద్య ఖర్చులు తానే భరిస్తానని వెంకటేష్ ఆరోగ్యంగా వచ్చిన తర్వాత అన్ని అంశాలు మాట్లాడుదామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు 100 శాతం అనుకూల స్పందన వచ్చే విధంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




పుట్టపర్తి, (**కదిలించే వార్త**) **మే 20:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు 100 శాతం అనుకూల స్పందన వచ్చే విధంగా పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు ఫీడ్‌బ్యాక్ మెరుగుదల గురించి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గుణాత్మకంగా పంపిణీ చేయాలని ఆదేశించారు అన్న క్యాంటీన్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ఆహార నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు, ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా డి సి హెచ్ ఓ, మరియు పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మరుగుదొడ్లు, సౌకర్యము, బస్సులు సకాలంలో రాక పోకలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.దీపం పథకం గ్యాస్ డెలివరీ బాయ్‌లు పౌరుల నుండి అదనపు మొత్తాన్ని వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. పాయింట్లను సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాక్షి ప్రతినిధి అశోక్ వర్ధన్ పై దాడి ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు




అనంతపురం (**కదిలించే వార్త**) **మే 20:** గుంటూరు జిల్లా సాక్షి ప్రతినిధి అశోక్ వర్ధన్ పై దాడి ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు ఈపైచాచిక చర్యఖండిస్తున్నాం అనంతపురం జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఒక నీతి నిజాయితీగా బతుకుతున్నటువంటి ప్రతి ఒక జర్నలిస్టుకు తను వృత్తి ధర్మం లోని భాగంగాతను చేసిటువంటి విధులకు ఆటంకం కలిగిస్తూ ఇలాంటి దాడులు పలుమార్లు ఎదురవుతున్నాయని సమాజంలో జర్నలిజం అనేది దిశా నిర్దేశం చేసేటువంటి వృతి ధర్మాన్ని తుట్లుపొడిచే విధంగా తయారు చేస్తున్నారు జర్నలిజం అంటే నిజాయితీగా రాసే విధానాన్నికి స్వేచ్ఛలేకుండా పోతుంది ఈ మారుతున్న తరుణం లో రాజకీయ మరియు గుండాయిజం మరియు సంఘవిద్రోగు చేతుల్లో జర్నలిజం నలిగే పరిస్థితి ఏర్పడింది ,ఇది ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో నీతి నిజాయితీ కరబడి అవినీతికి, అ నైయితిక,అసాంఘిక కార్య కలాపాలకు నిలయంగా సమాజం మారుతూ స్వేచ్ఛ ,సౌభ్రాత్యం ప్రజాతంత్ర పరిపాలనకు అడ్డుగోడులా మారిపోతుంది దీని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాం దాడి చేసిన వారిని ఎటువంటి వారైనా నిష్పక్షపాతంగా వారికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వారిపై చర్యలు ఇంకొకరికి కనువిప్పు కావాలని భవిష్యత్తులో జర్నలిస్టులపైదాడి చేయాలంటే వణుకు పుట్టే విధంగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఎం నాగేంద్ర యాదవ్. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు దీన్ని సమ్మతంగా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి రెడ్డి ఉపాధ్యక్షులు జీవన్ కుమార్ ప్రధాన నాయకులైన జాబ్ సభ్యులందరూ కూడా తీవ్రంగా ఖండించారు.

# పీటీసీ సమస్యకు మంత్రి నారా లోకేష్ గంటలో పరిష్కారం చూపించారు

ఇక నుంచి వాకర్స్ కి, క్రీడాకారులకు ఎలాంటి సమస్య రానివ్వను

సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ

పీటీసీలో సమస్యలకు శాప్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తాం

పీటీసీలో ఎమ్మెల్యే దగ్గుపాటిని ఘనంగా సన్మానించిన వాకర్స్, క్రీడాకారులు





అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **మే 20:** ఓ అధికారి అత్యుత్సాహం వలన.. 6 నెలలపాటు పిటిసి మైదానంలో క్రీడాకారులు ఇబ్బందులు పడ్డారని... ఇక నుంచి ఆ సమస్య ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఇటీవల పోలీస్ సెలక్షన్స్ లో భాగంగా పిటిసి మైదానంలో ఉన్న పలు క్రీడలకు సంబంధించిన వాటిని తొలగించారు. తిరిగి వాటిని ఏర్పాటు చేసే క్రమంలో ఓ అధికారి అడ్డుకున్నారు. దీంతో ఆరు నెలలుగా పిటిసి లో క్రీడాకారులు, వాకర్స్ ఇబ్బంది పడ్డారు. దీంతో విషయాన్ని వాకర్స్ అసోషియేషన్ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు వచ్చి సమస్యను వివరించారు. ఆయన వెంటనే మంత్రి నారా లోకేష్, శాప్ చైర్మన్ రవినాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చూపిన చొరవకు కృతజ్ఞతగా ఇవాళ క్రీడాకారులు, వాకర్స్ పిటిసి మైదానంలో ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడాకారులకు ఎంతో అనువుగా ఉండే పిటిసి మైదానంలో తిరిగి మాకు అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి ఎప్పుడూ కృతజ్ఞతగా ఉంటామని వారు తెలియజేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి చిన్నారులతో సరదాగా క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగానే కేవలం గంటలోపు అక్కడ క్రీడాకారులకు అనుమతి వచ్చేలా ఆదేశాలిచ్చారన్నారు. అంతేకాకుండా అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని కూడా మంత్రి నారా లోకేష్ ఆదేశించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. పీటీసీలో ఉన్న కొన్ని సమస్యలను కూడా శాప్ చైర్మన్ ఛైర్మన్ రవినాయుడు దృష్టికి తీసుకెళ్లామని.. త్వరలో వాటిని కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీరాములు, రాజు, క్రిష్టప్ప, దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 40రోజుల్లో 40ఏళ్ల అనుభవం ఉన్న నాయకున్ని ఓడించాం

అనంతపురం మినీ మహానాడులో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఘనంగా మినీ మహానాడు..

కార్యకర్తలతో నిండిపోయిన కమ్మభవన్

23వేలు ఉన్న సభ్యత్వాలు సంఖ్య 78వేలకు చేర్చాం

వచ్చే మహానాడుకు అర్బన్ లో పార్టీ తిరుగలేని శక్తిగా ఎదుగుతుంది

ఇక్కడ గ్రూపులకు తావులేదు..

కార్యకర్త దగ్గరి నుంచి నావరకు అంతా ఒక్కటే

మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది.. ఎంపీ అంబికా





అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **మే 20:** టికెట్ సాధించిన 40 రోజుల్లో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న నాయకున్ని ఓడించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం నగరంలోని కమ్మ భవన్ లో మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అబ్బర్వర్ లక్ష్మీనారాయణతో పాటు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారీ స్థాయిలో కార్యకర్తలు తరలిరావడంతో కమ్మభవన్ మొత్తం జనంతో నిండిపోయింది. బయట కూడా భారీ స్థాయిలో కార్యకర్తలు నిల్చుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గత రెండు సంవత్సరాలలో చనిపోయినా కార్యకర్తలకు నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తర్వాత తెలుగుదేశం పార్టీ ఉంటుందా లేదా అన్న కామెంట్స్ దగ్గర నుంచి 164 స్థానాలతో విజయం సాధించి వైసీపీని నేలమట్టం చేసిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. కోటి సభ్యత్వాలతో దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాల రికార్డును సాధించారన్నారు. కేవలం వంద రూపాయలు కడితే 5లక్షల భీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మరణించిన 5మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5లక్షల వరకు సాయం అందిందన్నారు.

### గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి

గత ఐదేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఇటు రాప్తాడు, అటు అనంతపురంలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నా గత ఐదేళ్లలో రుద్రంపేట రోడ్డు పూర్తి చేయాలేకపోయారన్నారు. అది నేను ఎమ్మెల్యే అయ్యాకనే చేశానన్నారు. అందుకే ఈ 11 నెలల కాలంలోనే 165 మందికి రెండు కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. అనంతపురంలో ఇప్పటికే 35 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, మరో 30 కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 750కోట్లతో నిర్మిస్తామన్నారు. నడిమి వంకకు ప్రొటెక్షన్ వాల్ 80కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును నగర సమీపంలో మరో ప్రాంతానికి తరలిస్తామని ఇందుకు అనుమతులు కూడా వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరి చేస్తూ.. ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామన్నారు. వచ్చే నెలలో ప్రతి రైతుకు 20వేల



రూపాయలు అన్నదాత సుఖీభవ కింద సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అమ్మకు వందనం కింద 15వేల ఆర్థిక సాయం, ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తారన్నారు. అనంతపురం పలు అంశాలను తీర్మానించారు. అనంతపురం నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ ను తరలించుట, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, మరువంక నడిమి వంక లకు సైడ్ వాల్స్ ఏర్పాటు, అనంతపురం నగరానికి ఎలక్ట్రికల్ సిటి బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. బీసీ భవన్, కాపు భవన్, వైశ్య భవన్, పద్మశాలి భవన్, ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ భవన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

### పార్టీలో ఉన్నది ఒక్కటే గ్రూపు

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గ్రూపులకు తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఇక్కడ ఉన్నది తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రూపు మాత్రమేనన్నారు. ఇప్పటికే చాలా మందికి నామినేటెడ్ పోస్టులు వచ్చాయని కూటమిలో భాగస్వామ్యమైన జనసేన, బీజేపీలకు కూడా పదవులు దక్కాయన్నారు. ఇంకా పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్కర్నీ విస్మరించేది లేదని కాస్త సమయం తీసుకున్నా కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. పార్టీలో చిన్న కార్యకర్త దగ్గర నుంచి నా వరకు అంతా సమానమేనని మనం అంతా పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. వచ్చే మహానాడుకు అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా మారుద్దామని.. ఇందుకోసం అంతా ఐక్యంగా అడుగులు వేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.



### మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది.. ఎంపీ అంబికా

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చి.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీరుస్తున్నారన్నారు. గుత్తి మండలంలో 22వేల కోట్లతో రెన్యూ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని.. దీని ద్వారా 1500మందికి ఉద్యోగాలొస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి.. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కారులో రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయన్నారు. కడపలో జరిగే మహానాడుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరై.. విజయవంతం చేయాలని ఎంపీ అంబికా పిలుపునిచ్చారు..

# ఎంపీడీవోలు బాధ్యతగా పనిచేయాలి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెగ్యులారిటీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఎంపీడీవోలు సక్రమంగా పనిచేయకపోతే శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్






పుట్టపర్తి, (**కదిలించే వార్త**) **మే 20:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెగ్యులారిటీ పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని %ూ+ూ% సమావేశ మందిరంలోజిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో, డిప్యూటీ ఎంపీడీవోలతో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మండల స్థాయిలో జరిగే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ సమత, విజయేంద్రప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ఎస్సి మల్లికార్జునప్ప, గ్రామ ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

### స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జూన్ నెల స్వచ్ఛ ఆంధ్ర థీమ్ కాన్సెప్ట్ "నీరు-మీరు". అన్ని భవనాలు మరియు బహిరంగ ప్రదేశాలలో ఉన్న నీటి సేకరణ నిర్మాణాలను శుభ్రపరచడంపై విస్తృతంగా అవగాహన

### కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు

నీటి సేకరణను ఉపయోగించుకోవడానికి ఈ మూడు వారాలు ప్రణాళిక వేయండి.నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు మరియు భూగర్భ జల వినియోగం, సమీక్షించారు ఇంటింటికి చెత్త సేకరణకు పంచాయతీ సేవలు వేగవంతం చేయాలి ఇంటింటికి చెత్త సేకరణ 100% ఉండాలి.లేపాక్షి, హిందూపూర్, రోళ్ల, అగలి, నల్లమడ, తనకల్లు మరియు కొత్తచెరువు మండలాలు ఇంటింటికి చెత్త సేకరణను సేకరించడంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి. పంచాయతీ కార్యదర్శి కార్యకలాపాలు మరియు క్షేత్ర స్థాయిలో పనులను లు పర్యవేక్షించాలి. పై కార్యక్రమాలలో అమలలో ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వహిస్తే వారిని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి పైపులు లీకేజీ జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని తెలిపారు.100 శాతం షెడ్లు పూర్తిచేయాలని తెలిపారు. కార్యాచరణ పనులపై సంబంధిత ఎమ్మార్వోలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు, జిల్లాలో ఎక్కడ కూడా ఈ ఆటో, ట్రై సైకిల్లు. ట్రాక్టర్లు, చెత్త రవాణా కు ఉపయోగించే పరికరాలు నిరుపయోగంగా ఉండకూడదు. వెంటనే మరమ్మత్తులు పనులు చేపట్టాలి. క్లాప్ మిత్ర గ్రూపులు నియమించుకోవాలి. లేపాక్షి, ,హిందూపూర్, రొల్లా, అగలి మరియు చిలమత్తూరు మండలాలు చెత్తను వేరు చేయడంలో చాలా వెనకబడి ఉన్నారని తెలిపారు తదుపరి సమావేశం ఇంటింటికీ చెత్త సేకరణ పురోగతిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలి ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలోనల్లమడ, మడకశిర, ముదిగుబ్బ, అగలి మరియు రొల్లా మండలాల్లో పెండింగ్‌లో ఉన్న లు మరియు ల నిర్మాణం పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవరకు హాజరైన సమన్వయ కర్త రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి



కళ్యాణదుర్గం (**కదిలించే వార్త**) **మే 20:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం, చెన్నెంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు ఓబుళప్ప ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ దేవరకు హాజరై విందు కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి మరియు మండల పార్టీ కన్వీనర్ హనుమంతరాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, ఎంపీపీ కుమారుడు భీమేష్, అండేపల్లి రమేశ్, చెన్నంపల్లి మల్లారెడ్డి, నరేంద్ర, పాతలింగ,యువత అధ్యక్షుడు చరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురము నగరపాలక సిబ్బందితో సమావేశం నిర్వహించిన కమిషనర్ బాలస్వామి






అనంతపురం (**కదిలించే వార్త**) **మే 20:** జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వర్తిస్తూ అంకిత భావంతో పనిచేయాలి సమయపాలన తప్పనిసరి పాటించాలి గ్రీవెన్సస్ ను సకాలం లో పరిష్కరించాలి విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేంక్షించేది లేదు నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

## యోగాంధ్ర- 2025లో జిల్లా అధికారులు భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, **(కదిలించే వార్త) మే 20:** యోగాంధ్ర- 2025లో జిల్లా అధికారులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర క్యాంపెయిన్ - 2025"పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున జూన్ 21వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన వెన్యూని తనిఖీ చేయాలన్నారు. జిల్లాస్థాయిలో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ ఉంటారని, వారిని ఏర్పాటు చేసేలా ఎంపీడీవోల చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామస్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ ని తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో కూడా యోగాంధ్ర నిర్వహించాలని, ఈ కార్యక్రమం కోసం మండలాల్లో మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రోజువారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను పూర్తి చేసేందుకు అన్ని విధాల సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి, డ్వామా పీడి సలీం భాష, జిఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఎస్డిఓ ఉదయ్ భాస్కర్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కేబినెట్ సమావేశం కు సహచర మంత్రులతో కలసి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



**(కదిలించే వార్త) మే 20:** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం కు సహచర మంత్రులతో కలసి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 20:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : పుట్టపర్తి రూరల్ మండలం పెడబల్లి గ్రామానికి చెందిన శ్వేత యాక్సిడెంట్ కారణంగా ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నా ఆమెకు ఐదు లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

## సూర్య ఘర్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లు అదా







పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 20:** పుట్టపర్తిలోని సాయి ఆరామంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , జిల్లా కలెక్టర్ చేతన్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీని మంజూరు చేసి ప్రజలకు చవకగా విద్యుత్ ను అందిస్తున్నాయి.


## ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి .





శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 20:** నియోజకవర్గం : నల్లమాడ మండలం రెడ్డిపల్లి కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుంటే కుటుంబం బాగుంటుందని మహిళలకు ఉపాధి కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారని, శిక్షణ అనంతరం మిషన్లను కూడా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగ చేసుకావాలని సూచించారు.

# రాష్ట్రపతి, గవర్నర్ చక్రవర్తులా?



అసెంబ్లీ బిల్లుల విషయమై సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాల గురించిన చర్చలు చాలా జరుగుతున్నా ప్రజాభిప్రాయం ఎట్లా ఉన్నదనే ప్రస్తావన మాత్రం ఎక్కడా రావటం లేదు. ఈ అంశంపై రాజ్యాంగం, చట్టాలు, గత వివాదాలు, తీర్పులలో విషయాలు చాలానే ఉన్నాయి. అవి అన్నీ ప్రస్తుతం చర్చకు వస్తున్నాయి. అంతవరకు మంచిదే. అదే సమయంలో కొన్ని వివాదాలకు అసాధారణ స్వభావం ఉంటుంది. అటువంటి సందర్భాలలో, ప్రజాభిప్రాయం ఏ విధంగా ఉందనేది గమనించడం కూడా అవసరం. తమిళనాడు గవర్నర్ తీరును పురస్కరించుకొని తలెత్తిన సమస్య అటువంటిది. రాష్ట్రపతి, తదితరుల రాజ్యాంగ అధికారాలు ఏవైనా, అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో వీరెవరూ మధ్యయుగాల నాటి చక్రవర్తులు కారు. అందరి అధికారాలకు మూలం ప్రజాభిప్రాయంలో ఉంటుంది. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే ప్రజాస్వామిక వ్యవస్థలు ఏర్పడటం, రాజ్యాంగాలు, చట్టాలు రూపొందటం నిజమే. అటువంటప్పుడు, యథాతథంగా ఆలోచించినట్లయితే ప్రతి అంశంపై ప్రజాభిప్రాయం ఏ విధంగా ఉందనేది ఆలోచించనక్కరలేదు. కొన్ని దేశాలలో వలె ప్రతి ముఖ్యమైన అంశంపై రెఫరెండం అవసరం లేదు. కానీ అదెప్పుడు? ఎన్నికైన అధికారపక్షం గాని, ప్రతిపక్షాలు గాని అటువంటి అభిప్రాయాలకు, అవి ప్రతిఫలించే రాజ్యాంగానికి, చట్టాలకు అనుగుణంగా, అక్షరబద్ధంగా, స్ఫూర్తిబద్ధంగా కూడా వ్యవహరించినప్పుడు, పాలించినప్పుడు. అప్పుడే అది ప్రజాస్వామ్యబద్ధ పాలన అవుతుంది. ప్రజలకు ఆమోదకరం అవుతుంది. అందుకు భిన్నంగా వ్యవహరించే అధికారాలు, హక్కులూ రాజకీయ పార్టీలకు, ప్రభుత్వాలకు ఏ విధంగానైతే ఉండవో గవర్నర్లకు, రాష్ట్రపతులకు కూడా ఉండవు. ఎవరూ దైవాంశ సంభూతులు, గతకాలపు చక్రవర్తులు కారు. అందువల్ల, గవర్నర్లను, రాష్ట్రపతినే సుప్రీంకోర్టు ఆదేశిస్తుందా? అనే ప్రశ్న ఎంత మాత్రం అవగాహన లేని, విలువ లేని దురహంకార పూరితమైన వైఖరి మాత్రమే. ఇది చూసినప్పుడు అమెరికాలో జరుగుతున్నది గుర్తుకు వస్తున్నది. భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ అంటారు. నిజమా కాదా అన్నది అట్లుంచి, ప్రపంచ ప్రజాస్వామ్యానికే మాతృక అని ప్రధాని మోదీ సగర్వం గా చాటిచెప్తుంటారు. అమెరికాను గొప్ప ప్రజాస్వామ్యమంటారు. ప్రస్తుతం ఈ రెండు ఘనమైన ప్రజాస్వామ్యాల్లో జరుగుతున్నది ఒకే విధంగా ఉండటం విశేషం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అక్రమ వలసదారులని చెప్పేవారి నుంచి మొదలుకొని, స్వయంగా తమ పౌరులు అయి నవారిపై, పరిపాలనా వ్యవస్థపై తీసుకుంటున్న పలు చర్యలపై కోర్టులు స్టే విధిస్తున్నాయి. కొన్నింటిని కొట్టివేస్తున్నాయి. ఆయా కోర్టు ఉత్తర్వులను ట్రంప్ ప్రభుత్వం పాటించడానికి బదులు బహిరంగంగా ధిక్కరిస్తున్నది. ఆ జడ్జీలను ప్రభుత్వంతో పాటు, ట్రంప్ అధికారులు, అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీ నాయకులు బాహాటంగా పదేపదే విమర్శిస్తున్నారు. వారిని ఇంపీచ్‌మెంట్‌తో పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకరినైతే, నమ్మశక్యం కాని రీతిలో, ఏదో సాకు చూపి అరెస్టు చేసే దాకా వెళ్లారు. ఒక ఘనమైన ప్రజాస్వామ్యంలో ఇట్లా జరుగుతుండగా, మరొక ఘనమైన ప్రజాస్వామ్యంలో ఏమి జరుగుతున్నది? గత చరిత్రను పక్కన ఉంచుదాం. తమిళనాడు బిల్లుల సంగతి చూద్దాం. అక్కడి అసెంబ్లీ ఒకటికి రెండుసార్లు రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆమోదించిన బిల్లులను కూడా అక్కడి గవర్నర్ రవీంద్ర నారాయణ్ రవి నెలలు, సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచుతారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత సైతం నిబంధనలకు విరుద్ధంగా అప్పుడు రాష్ట్రపతి పరిశీలనకు పంపుతారు. బిల్లుల పట్ల ఆ విధమైన వైఖరి వల్ల రాష్ట్రంలో వేర్వేరు శాఖల పరిపాలన దెబ్బతింటుంది. అయినప్పటికీ ఆయన లెక్కచేయరు. ఇదే ఒక అప్రజాస్వామికమైన, రాజ్యాంగ విరుద్ధమైన దారుణ ప్రవర్తన కాగా, అంతకన్న దారుణమైనది మరొక స్థాయిలో జరుగుతుంటుంది. అది ఢిల్లీ స్థాయిలో. అక్కడి నుంచి అన్నీ గమనించే హోంశాఖ, హోంమంత్రి, ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఎవరూ అది తగదని వారించరు. పరిస్థితిని సరిదిద్దరు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తులు చేసినా పట్టించుకోరు. గవర్నర్ రవి ఇది చాలదన్నట్లు, తన అధికార పరిధులను బాహాటంగా అతిక్రమిస్తూ, అక్కడి అధికారపక్షమైన డీఎంకేకు వ్యతిరేకంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తుంటారు. అటువంటి కార్యకలాపాలలో పాల్గొంటారు. గవర్నర్ రవికి ఒక ప్రతిష్ఠాత్మకమైన నేపథ్యం ఉంది. ఐపీఎస్ అధికారి అయిన ఆయన అందుకు సంబంధించిన పలు హోదాలలో పనిచేసిన తర్వాత, కొన్ని చోట్ల గవర్నర్‌గా కూడా ఉండిన వెనుక, నాగాలాండ్‌కు గవర్నర్‌గా నియమితులయ్యారు. సమస్యాత్మక ఈశాన్య భారత రాష్ట్రాలలో ఐపీఎస్ నుంచి, సైన్యం నుంచి రిటైరైన వారిని గవర్నర్లుగా నియమించటం ఎప్పటినుంచో ఉంది. అంతవరకు సరే. కానీ, వాటన్నింటిలో అతి క్లిష్టమైన, అతి సున్నితమైన నాగాలాండ్‌లో జాగ్రత్తగా వ్యవహరించాలి. పైగా అప్పుడు నాగా సంస్థలకు, కేంద్రానికి మధ్య చర్చలు జరుగుతున్నాయి. అంతకుముందు అక్కడ పనిచేసిన వారిలో జనరల్ కె.వి.కృష్ణారావు ఉన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పనిచేసిన కె.పద్మనాభయ్య నాగాలతో చాలాసార్లు చర్చలు జరిపారు. అప్పుడంతా వారు ఎంతో నేర్పుగా వ్యవహరించారు. కానీ, రవి తీరుతో విసుగెత్తిన నాగాలు ఆయనను తొలగిస్తే తప్ప చర్చలు జరుపబోమని ప్రకటించటంతో కేంద్రం తనను తమిళనాడుకు బదిలీ చేసింది. రాజకీయంగా ఆ రాష్ట్రం మరొక విధంగా సున్నితమైనది. కానీ, ఆయన తీరు మారలేదు. విషయం చిలికిచిలికి ప్రస్తుతం మనం చూస్తున్నట్లు గాలివానగా మారింది. అసలు సమస్య కేంద్రం వద్ద ఉంది. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నచోట వాటిని రకరకాల ఇబ్బందులకు గురిచేయటం, వీలైతే పడగొట్టడం, అందుకు గవర్నర్లను ఉపయోగించుకోవటం. వాస్తవానికి ఈ అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన ధోరణిని ఆరంభించింది కాంగ్రెస్ పార్టీ. ఆ దుష్ట సంప్రదాయాన్ని బీజేపీ కూడా కొనసాగిస్తున్నది. అప్పుడు కాంగ్రెస్‌కు నీతులు చెప్పి తానిప్పుడు అదే పనిచేస్తున్నది. తమిళనాడు పొరుగున గల కేరళలో ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ఇటు తెలంగాణలో తమిళిసై, అటు పశ్చిమబెంగాల్‌లో ఆనందబోస్‌ల చర్యలు తెలిసినవే. ఇప్పుడు గవర్నర్ రవిని కేంద్రం ఇన్నిన్ని జరుగుతున్నా అదుపు చేయకపోగా, తమకు కొరకరాని కొయ్యగా మారిన డీఎంకేను ఆయన చికాకు పరచటాన్ని చూసి ఆనందిస్తున్నదనాలి. గవర్నర్ పదవి రాజ్యాంగపరమైనది అయినప్పుడు, రాజ్యాంగానికి అధినాయకత్వ స్థానంలో గల రాష్ట్రపతి ఏమి చేస్తున్నట్లు? పైకి కన్పించింది అయితే ఏమీలేదు. తను ఏమైనా చేసినా మనకు కన్పించలేదో లేక రబ్బర్ స్టాంప్ వలె వ్యవహరించారో తెలియదు. ఇంతకూ ఏప్రిల్ 8వ తేదీ నాటి తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందేమిటి? ప్రజలు రాజ్యాంగం ప్రకారం ఎన్నుకున్న చట్టసభలు నిబంధనల మేరకు ఆమోదించిన బిల్లులకు తమ స్థాయిలో ఆమోదం తెలుపటంలో గవర్నర్లు గాని, రాష్ట్రపతి గాని అసమంజసమైన జాప్యం చేయరాదని. నిబంధనలకు లోబడి పరిశీలించటం, పున:పరిశీలన కోసం అసెంబ్లీకి తిప్పి పంపటం వంటివి సరే. కానీ, అవే నిబంధనలకు అనుగుణంగా అసెంబ్లీ తాను చేయవలసిందంతా చేసిన తర్వాత ఏదో ఒకటి తేల్చటంలో విపరీత జాప్యాలు ఎందుకు? అసెంబ్లీ రెండవసారి ఆమోదించినాక ఇక ఆపేందుకు వీల్లేదన్న నిబంధనను పాటించకపోవటమెందుకు? అట్లా జరిగినప్పుడు, అందులో రాజ్యాంగంతో నిమిత్తం లేని రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అనుమానం సహజంగా కలుగుతుంది. న్యాయమూర్తులు చేసింది, ఒకవైపు రాజ్యాంగ నిబంధనలకూ, స్ఫూర్తికి, మరొకవైపు ప్రజాస్వామిక పాలనకు అనుగుణంగా ఉండేట్లు, బిల్లుల ఆమోదానికి మూడు నెలల గడువు విధించటం మాత్రమే. గవర్నర్లకు, రాష్ట్రపతికి కూడా. మూడు నెలలకు మించితే ఆ బిల్లులు ఆటోమేటిక్‌గా ఆమోదం పొందినట్లేనని కోర్టు స్పష్టం చేసింది. అందులో ఆక్షేపించవలసిందేమీ కన్పించదు. పైగా స్వయంగా కేంద్రమే ఇటువంటి గడువుతో 2016లో మూడు మెమోలు జారీచేసినట్లు కోర్టు గుర్తుచేసింది. నిజానికి రాష్ట్రపతి లేఖను అవకాశంగా తీసుకుని గవర్నర్లు, రాష్ట్రపతితో పాటు స్పీకర్ల అధికారాలు, పరిమితులను కూడా న్యాయమూర్తులు నిర్వచించినట్లయితే ప్రజాస్వామ్యానికి చాలా మేలు జరుగుతుంది. ఇంత జరిగి, ఇంత స్పష్టత వచ్చిన తర్వాతనైనా కేంద్రప్రభుత్వం, అధికార పార్టీ వారు తమ తప్పిదాన్ని గుర్తించి వైఖరిని మార్చుకోలేదు. రాష్ట్రపతి ద్వారా రకరకాల సాంకేతిక ప్రశ్నలతో సుప్రీంకోర్టుకు లేఖ రాయించారు. అందువల్ల కోర్టు మౌలిక ఉత్తర్వుల పరిస్థితి మారేది ఏమీ ఉండదని, న్యాయనిపుణులు గతంలోనూ తలెత్తిన ఇదే విధమైన కేసులను ఉదహరిస్తూ స్పష్టం చేస్తున్నారు. గవర్నర్ రవికి సుప్రీంకోర్టు ఇదే బిల్లుల విషయంలో ఆదేశాలు జారీచేయగా, ఆయన కొన్ని ఆమోదించి, కొన్ని చేయక తన చమత్కారాన్ని ప్రదర్శించారు. దానిపై కోర్టు ఆగ్రహించి ఈ తాజా తీర్పు చెప్పింది. అయినప్పటికీ గ్రహించక రాష్ట్రపతికే ఆదేశాలిస్తారా? అంటూ తమ అధికార దురహంకారాన్ని బీజేపీ నేతలు ప్రదర్శిస్తున్నారు. ఈ మొత్తం సంఘటనల పరంపరపై బయట ఈ దేశ ప్రజల అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయో గమనించాలనే ఆలోచన ఎవరికైనా కలుగుతున్నదా? రాజ్యాంగ పీఠిక మొదటి వాక్యమే 'ఈ దేశప్రజలమైన మేము' అంటూ ఆరంభమవుతుంది. కానీ గవర్నర్లు, బిల్లులు, రాష్ట్రపతుల విషయానికి సంబంధించి, ప్రతిపక్ష ప్రభుత్వాల పట్ల కాంగ్రెస్, బీజేపీల బాహాటమైన రాజ్యాంగవిరుద్ధ, ప్రజాస్వామ్య విరుద్ధ, ప్రజాభావనల విరుద్ధ వ్యవహరణలు, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యమని చెప్పుకొనేందుకే సిగ్గు కలిగించే విధంగా ఉన్నాయి. ఎప్పుడైనా పెద్దదా, చిన్నదా అనే పరిమాణాల కన్నా ఎంతటి ప్రమాణాలు కలదన్నదే లెక్కించదగ్గది కావాలి. ఆ విధంగా చూసినప్పుడు ఈ పార్టీలు మన ప్రజాస్వామ్యాన్ని,

## ఘనంగా ప్రారంభమైన అనంతపురం అర్బన్ పసుపు పండుగ మినీ మహానాడు..!






అనంతపురం **(కదిలించే వార్త) మే 20:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా, జెండా వందనం నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాం. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ గారు, పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ రాష్ట్ర, జిల్లా, నగర స్థాయి టిడిపి అనుబంధ సంఘాల నేతలు భారీగా హాజరయ్యారు. పార్టీ పునాదులు బలపడేలా, ప్రజా సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మన టీడీపీ కుటుంబానికి ఇది మరొక మైలురాయి.

## సిడ్నీ నుంచి సింగపూర్ వరకూ విశ్వాసాన్ని చాటిన గ్లోబల్ కనెక్ట్ యాత్ర!




అనంతపురం **(కదిలించే వార్త) మే 20:** సిడ్నీ, మెల్బోర్న్, బ్రిస్బేన్, ఆక్లాండ్, సింగపూర్ నగరాల్లో జరిగిన వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ మీటింగ్‌లు అద్భుతంగా జరిగాయి. ప్రతి మీటింగ్‌లోనూ జగనన్న గారి నాయకత్వంపై గల నమ్మకం, ప్రజల కోసం సాగిన పాలనపై గౌరవం స్పష్టంగా కనిపించింది. ఆయన తీసుకొచ్చిన పాలనా మార్పులు, ఆరోగ్య సంస్కరణలు, విద్యా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ~ ఇవన్నీ గణాంకాలతో నిరూపించబడ్డాయి. పచ్చ మీడియా అబద్ధాలకు ఎదురుగా, సోషల్ మీడియా వేదికగా నిజాన్ని ప్రపంచానికి చాటాలనే పిలుపునిచ్చాను. ఎన్నారైల ఆదరణ నాకు గౌరవం మాత్రమే కాదు ~ బాధ్యతను కూడా పెంచింది.ఇది ముగింపు కాదు ~ ఇది జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలనే సంకల్పానికి ఒక గొప్ప ఆరంభం అని తెలిపారు.

## వాట్సప్ లో కొత్త మోసం.. జాగ్రత్త!

### ఇమేజ్ ఆటోమేటిక్ డౌన్లోడ్ ఆప్షన్ ను డిసేబుల్ చేయండి..



**(కదిలించే వార్త) మే 20:** సైబర్ నేరగాళ్లు వాట్సప్ లో ఫొటో పంపి "స్టెగనోగ్రఫీ" అనే కొత్త మోసానికి పాల్పడుతున్నారు. ఆ ఫొటోను డౌన్లోడ్ చేయగానే ఖాతాల్లోని నగదు మాయం అవుతోంది. బైనరీ కోడ్ తో ఉన్న ఫొటో ద్వారా మాల్వేర్ డివైజ్ లోకి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత మన నంబర్లకు వచ్చే ఓటీపీ లు సైబర్ నేరగాళ్లకు చేరతాయి. కొత్త నంబర్ల నుంచి వచ్చే ఫొటోలు డౌన్లోడ్ చేయొద్దని, ఇమేజ్ ఆటోమేటిక్ డౌన్లోడ్ ఆప్షన్ ను డిసేబుల్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు తేదీలో చిన్న మార్పు

### ఈనెల 21 న పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు

పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 20:** పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఎంపీ పార్థసారథి ,పార్టీ పరిశీలకులు ,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప ,రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ జిల్లా నాయకులు, టీడీపీ ప్రజా ప్రతినిధులు ,మహిళా సంఘాల సభ్యులు,టీడీపీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి నియోజకవర్గ మినీమహానాడు ప్రారంభం మినీ మహానాడులో ప్రవేశపెట్టనున్న పార్టీ తీర్మానాల గురించి సమావేశం లో చర్చ పార్టీలో మరణించిన వారికి ,మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు మద్దతుగా సంతాపం తెలపాలని నిర్ణయం పుట్టపర్తి నియోజకవర్గంలో చేపట్టబోయే కార్యక్రమాలు ,వారిపై కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ ఉంటాయన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి చర్చించి వాటిపై పార్టీ అధిష్టానానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుంది. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని టిడిపి పార్టీ మరియు అనుబంధ కమిటీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు ,టీడీపీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి లో జరిగే నియోజకవర్గ మినీ మహానాడుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రత్యేకంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీమంత్రి రఘునాథ్ రెడ్డి కోరారు.

# రకుల్ ప్రీత్ సింగ్‌కు ఫోన్ ట్యాపింగ్‌కు లింక్..



తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ను కొత్త పరిచయం చేయాల్సిన అవసరం లేదు. పవన్ కల్యాణ్, ప్రభాస్ మినహా అందరు స్టార్ హీరోలతో యాక్ట్ చేసింది. మహేశ్ బాబు - ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్‌లో వచ్చిన స్పైడర్, రామ్ చరణ్ - సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన ధృవ, ఎన్టీఆర్ - సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన నాన్నకు ప్రేమతో, అల్లు అర్జున్ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో సరైనోడు వంటి సినిమాల్లో రకుల్ హీరోయిన్‌గా నటించింది. ఈ నాలుగు సినిమాల్లో ఆమె పాత్రలకు మంచి మార్కులే పడ్డాయి. ముఖ్యంగా తనకంటూ తెలుగులో అభిమానులను సంపాదించుకున్నది. ప్రస్తుతం టాలీవుడ్‌కు కాస్త గ్యాప్ ఇచ్చింది. బాలీవుడ్‌లో వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. నా ప్రయాణంలో వెనక్కి తిరిగి చూసిన ప్రతి సారి గుర్తుకు వచ్చేది నువ్వే.. నోట్ విడుదల చేసిన ఎన్టీఆర్ అయితే.. ప్రస్తుతం ం ˊ క ˊ ు ల ˉ క ˊ ు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె సినిమాల్లో ఫోన్ ట్యాపింగ్ సీన్లు ఉండటం హాట్ టాపిక్‌గా మారింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు సినిమాల్లో ఫోన్ ట్యాపింగ్ సన్నివేశాలే ఎక్కువ ఉండటంతో చర్చనీయాంశంగా మారింది. - 'రానా నాయుడు-2' స్ట్రీమింగ్ తేదీ ఖరారు.. అధికారిక ప్రకటన విడుదల కావడంతో ఫుల్ ఖుషీలో సినీ ప్రియులు నాన్నకు ప్రేమతో సినిమాలో ఎన్టీఆర్ రకుల్ ప్రీత్ సింగ్‌ను ట్రాప్ చేస్తాడు. జగపతిబాబు కోసం అందులో భాగంగా ఆమెకు సంబంధించిన ఫోన్ డిటేల్స్ అన్ని తీసుకుంటాడు దగ్గర అవుతాడు. రామ్ చరణ్ హీరోగా నటించిన ధృవ సినిమాలోనూ ఇదే తరహా సీన్ ఉంటుంది. రకుల్ ప్రీత్ సింగ్ ఫోన్ ట్యాప్ చేయడు కానీ.. రకుల్ ప్రీత్ ప్రతీ కదలిక హీరోకు శరీరంలో అమర్చిన ట్రాకింగ్ ద్వారా వల్ల మాటలు వింటాడు. - మా విడాకులకు మూడో వ్యక్తి కారణం.. సంచలనం సృష్టిస్తున్న హీరో భార్య పోస్ట్.. సింగర్‌తో ఎఫైర్ నిజమేనా? ఇక మహేష్ బాబు హీరోగా నటించిన స్పైడర్ సినిమాలో ఏకంగా మహేష్ బాబు హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ఫోన్ ట్యాప్ చేసి అన్నీ వింటాడు. ఆమె ప్రతి కదలిక గురించి తెలుసుకుంటూ.. తదుపరి స్టెప్ వేస్తాడు. ఈ సినిమాల్లోని సీన్లు అన్నీ గమనించిన నెటిజన్లు రియల్ లైఫ్‌లో అయినా జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. ఎన్నో ఒడిదుకులు ఎదురైన నా వెంటే నిలిచారు : ఎన్టీఆర్ థాంక్స్ పోస్ట్ ఇక ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంత సంచలనం క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెండు రాష్ట్రాల్లో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవడానికి ఈ కేసు కూడా ఓ కారణమని రాజకీయ విశ్లేషకులు భావించారు. ఈ కేసులో రాజకీయ ప్రముఖులే కాకుండా సినిమా సెలబ్రిటీలు కూడా ఉన్నట్లు ప్రచారం జరిగింది. పోలీసుల విచారణ ఒక్కో అంశం వెలుగులోకి వచ్చింది. టాలీవుడ్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, సమంత ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని పెద్ద ఎత్తున వార్తలు వినిపించాయి. కానీ.. ఈ వార్తలను ఆ ఇద్దరు హీరోయిన్లలో ఎవరూ ఖండించలేదు. అభిమానులు మాత్రం ఈ వార్తల వల్ల హీరోయిన్ల ప్రతిష్టకు, ఇమేజ్‌కు భంగం వాటిల్లే అవకాశాలున్నాయని ఫ్యాన్స్ మండిపడ్డారు. సినిమాల్లోనే కాదు.. రియల్ లైఫ్‌లోనూ రకుల్ ఫోన్ ట్యాపింగ్‌ను ఎదుర్కొన్నట్టేనని నెటిజన్స్ అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా రకుల్ వివాదాల్లో చిక్కి తెలుగు తెరకు దూరం కావడం పట్ల ఆమె అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.








## గోల్డ్ స్మగ్లింగ్ కేసులో

# కన్నడ నటి రన్యారావుకు ఊరట..!



గోల్డ్ స్మగ్లింగ్ కేసు లో కన్నడ నటి రన్యారావు తో పాటు తరుణ్ రాజ్ కొండూరు కు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని.. దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని.. భవిష్యత్‌లో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ 60 రోజుల్లోగా చార్జిషీట్‌ని దాఖలు చేయలేకపోయారు.ఈ క్రమంలో రన్యారావు, తరుణ్ రాజ్ ఇద్దరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న బంగారం స్మగ్లింగ్ కేసులో డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపులోకి తీసుకొని.. రూ.12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. 14.2 కిలోల విదేశీ బంగారు కడ్డీలను తీసుకెళ్తున్నట్లు ఆమె గుర్తించింది. ఇదే కేసులో తరుణ్ రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ముగ్గురు బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న కేంద్రం ముగ్గురిపై కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు నిందితులను నిర్బంధించడానికి చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీవల రాన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ

# స్పై కథల్లో బికినీ హీట్!



ఇప్పుడు ఆగస్టు 14వ తేదీన స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందిన వార్-2 రిలీజ్ కానుంది. మరో మూవీ ఆల్ఫా రూపొందుతోంది. బాలీవుడ్ క్రేజీ యూనివర్స్ లో యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ ఒకటి. కొన్నేళ్ల క్రితం ఆ యూనివర్స్ స్టార్ట్ అవ్వగా..



ఇప్పటికే ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఆదిత్య చోప్రా నిర్మించిన ఆ మూవీలు మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఇప్పుడు ఆగస్టు 14వ తేదీన స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందిన వార్-2 రిలీజ్ కానుంది. మరో మూవీ ఆల్ఫా రూపొందుతోంది.

అయితే %=ఖీ% స్పై యూనివర్స్ లోని సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉండగా.. హీరోయిన్ బికినీ సీన్ అందులో ఒకటి. ఇప్పటికే పలువురు హీరోయిన్స్ బికినీలతో గ్లామర్ షో చేసిన విషయం తెలిసిందే. వార్ మూవీ ఫస్ట్ పార్ట్ లో నటి వాణి కపూర్ బికినీలో కనిపించి సందడి చేశారు. తన స్పెషల్ అపీయరెన్స్ తో సినీ ప్రియులను మెప్పించారు. భైరవం బజ్ ఎఫెక్ట్.. మంచి బేరం కుదిరిందిగా.. షారుక్ ఖాన్ పఠాన్ మూవీలో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే బికినీ డోస్ తో సినిమాను వేరే రేంజ్ కు తీసుకెళ్లారు. అప్పట్లో దీపిక బికినీ సీన్స్ గురించి సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో డిస్కషన్స్ జరిగినా.. సినిమా వైపు అందరి దృష్టిని తిప్పాయి. ఇప్పుడు వార్ విషయంలో కూడా అదే జరుగుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో కియారా బికినీ విజువల్స్ వైరల్ గా మారడంతో.. యష్ రాజ్ ఫిల్మ్స్.. మూవీపై బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారని నెటిజన్లు చెబుతున్నారు. అప్పుడు దీపిక.. ఇప్పుడు కియారా అంటూ బికినీ పిక్స్ ను ట్రెండ్ చేస్తున్నారు. మొత్తానికి నెట్టింట ఇప్పుడు దీపిక, కియారాల బికినీ చిత్రాలు ఫుల్ వైరల్ అవుతున్నాయి. %హాశ్రీంశీ =ఝు౧% - నాదన్నది ఏదీ వదలను.. అందుకే ఐటీ రైడ్స్ జరిగాయి దీపిక లాగానే కియారా కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారని, సినిమాపై బజ్ పెంచుతున్నారని నెటిజన్లు చెబుతున్నారు. ఆమెలానే హిట్ కూడా అందుకునేలా కనిపిస్తున్నారని అంటున్నారు. మొత్తానికి అలా %=ఖీ% స్పై యూనివర్స్ సినిమాల్లో నటించే హీరోయిన్స్ ఎప్పటికప్పుడు బికినీలతో హాట్ టాపిక్ గా మారుతున్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఏదేమైనా.. వార్-2 మూవీ టీజర్ లో కియారా బికినీ ఫ్రేమ్ హైలెట్ అవుతుంది. గ్రీన్ కలర్ బికినీలో అమ్మడు సూపర్ అని అనేక మంది నెటిజన్లు ఇప్పుడు కొనియాడుతున్నారు. బికినీలో కియారా వేరే లెవెల్ లో ఉన్నారని కామెంట్లు పెడుతున్నారు. సినిమాకు కియారా గ్లామర్ ఫ్యాక్టర్ ను యాడ్ చేయనున్నట్లు క్లియర్ గా తెలుస్తోందని అంటున్నారు.

# ఇండస్ట్రీలో రష్మిక కు పోటీనే లేదా?

నేషనల్ క్రష్ రష్మికకు పోటీగా మరో నాయిక లేదా? ఇండస్ట్రీలో ఆమె చెప్పిందే వేదంగా పని చేస్తుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది. నేషనల్ క్రష్ రష్మికకు పోటీగా మరో నాయిక లేదా? ఇండస్ట్రీలో ఆమె చెప్పిందే వేదంగా పని చేస్తుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది.పుష్ప-2%-, -%ఛావా%-% విజయాలతో రష్మిక పాన్ ఇండియా లో తారా స్థాయికి చేరింది. అమ్మడు నటించిన 'సికిందర్' తప్ప అన్ని చిత్రాలు భారీ విజయాలు అందుకున్నవే. సికిందర్ రూపంలో భారీ వైఫల్యం ఎదురైనా? ఆ ప్రభావం ఎక్కడా రష్మికపై కనిపించలేదు. దీంతో అమ్మడికి ఎదురే లేకుండా సాగిపోతుంది. ప్రస్తుతం ఫోకస్ అంతా బాలీవుడ్ పైనే పెట్టింది. అలాగని టాలీవుడ్ ఛాన్సులు మిస్ చేసుకోలేదు. మంచి అవకాశాలు వస్తే నో చెప్పకుండా కమిట్ అవుతుంది. వచ్చే అవకాశాలు కూడా అలాంటివే. పారితోషికం కూడా భారీగా పెంచేసింది. ఒక్కో సినిమాకు భారీగా డిమాండ్ చేస్తుంది. రూపాయి తగ్గడానికి వీల్లేదంటూ కండీషన్లు పెడుతుందట. టెర్మ్స్ అండ్ కండీషన్స్ తూచ తప్ప కుండా పాటిస్తుందిట. - స్పై కథల్లో బికినీ హీట్! ఒకప్పుడులా ఇప్పుడు సెట్స్లో అదనంగా సమయం కేటాయించలేదట. టైమ్ కి



రావడం వెళ్లిపోవడం అన్నట్లే ఉంటుందిట. అలాగని దర్శక, నిర్మాతలను ఇబ్బంది పెట్టలేదుట. వాళ్ల మాటలకు విలువ నిస్తూనే పని చేస్తుందట. టైమ్ రష్మికది కాబట్టి ఇప్పుడేం చేసినా చెల్లుతుంది.

ఇక ఇండస్ట్రీలో రష్మికకు రీప్లేస్ మెంట్ నాయిక లేదని కూడా గట్టిగా వినిపిస్తుంది. రష్మిక నటించాల్సి వస్తే తాను చేయాల్సిందే తప్ప మరో నటితో రీప్లేస్ మెంట్ చేద్దామంటే డైరెక్టర్లు కూడా రాజీకి రావడం లేదుట. రష్మిక ఎనర్జీని మరే నటి మ్యాచ్ చేయలేకపోవడంతోనే ఈ రకమైన ఇబ్బంది ఎదుర వుతుందని కొంత మంది దర్శక, రచయితలు అభిప్రాయపడుతున్నారు. రష్మికని పక్కనబెట్టి కొత్త భామలతో రిస్క్ తీసుకుందామంటే? అందుకు నిర్మాతలు తొందరగా ఒప్పుకోవడం లేదుట. ఆమె బ్రాండ్ తో బిజినెస్ ముడిపడి ఉండటంతో? రూపాయి ఎక్కువైనా రష్మికనే ఒప్పి దామంటున్నారట.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710